రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం : పి.వి. సాయిబాబా

గానం :

# 44. రాగమయీ! ఓ ప్రకృతి చెలీ !

ప॥ రాగమయీ ! ఓ ప్రకృతి చెలీ ! - నిన్ను చూడగా నాలో

పరవశించు నవ కవిత - పల్లవించునే సమత ॥రాగ॥

చ॥1 పరిమళ మొసగే పారిజాతాలు - తెమ్మెర కౌగిలి నాడినా

పూల తేనియలు గ్రోలి తుమ్మెదలు - ప్రణయ గీతాలు పాడినా ॥రాగ॥

చ॥2 కోరికలూరే గున్న మావిపై - కోయిల లామని కూసినా

కిలకిల నవ్వే చెంగలువలపై - జాబిలి వెన్నెల కాసినా ॥రాగ॥

చ॥3 అలల సవ్వడిని జలజలపారి - కడలిని వాగులు కలిసినా

వింత రూపాలు పొందు మేఘాలు - మింట ఏకమై మెలిగినా ॥రాగ॥